క్లుప్తంగా

కల్యాణం.. కమనీయం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు

గుడుపల్లె: స్థానిక శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవం సోమవారం కనుల పండువగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల హోరు నడుమ శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. తర్వాత స్వామి వారిని పుర వీధులలో ఊరేగించారు. ఇంటింటా కర్పూర నీరాజనాలు సమర్పించారు.

మొక్కలు పంపిణీ



పలమనేరు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం ఐదు మొక్కలైనా నాటాలని పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో సోమవారం ఆయన మొక్కల పంపిణీ చేశారు. ఇప్పటికే పట్టణంలో 11వేల మొక్కలను పంపిణీ చేశామని, ఈ ఏడాదిలో 15వేల మైలు రాయిని దాటాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు.

హైవే పనులు అడ్డుకుని రైతుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

వి.కోట: బెంగుళూరు–చైన్నై ఎక్స్ ప్రెస్ హైవే పనులను మండలంలోని మిట్టూరు గ్రామ రైతులు సోమవారం అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుకు సమీపంలోని భూములకు వెళ్లడానికి 10 అడుగుల దారి వదిలి ప్రహరీ గోడ నిర్మించుకుంటామని అధికారులు గతంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, బండి బాట కూడా లేకుండా ప్రహరీ నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది అడుగుల దారి వదిలే వరకు తాము పనులను జరగనిచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

బీసీ సంఘ నాయకుల సమావేశం

పుంగనూరు: పట్టణంలోని బీసీ సంఘ నాయకులు సోమవారం సమావేశం నిర్వహించారు. సంఘ నాయకుడు హేమంత్ మాట్లాడుతూ బీసీలను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నూతనోత్సాహం

- కిటకిటలాడిన ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు



పలమనేరు/గంగవరం: ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయస్వామి, శ్రీమలాలమ్మ



సదుం: క్యూలలో వేచి ఉన్న భక్తులు, ప్రత్యేకంగా రంగు రంగుల పుష్పాలతో అలంకరించిన ఆలయం



కుప్పం: తిరుపతి గంగమ్మ దేవాలయంలో భక్తుల రద్దీ



పుంగనూరు: టగ్ ఆఫ్ వార్ ఆడుతున్న మహిళలు

పలమనేరు/గంగవరం/బైరెడ్డిపల్లె/పెద్దపంజాణి/వి.కోట: పలమనేరు నియోజకవర్గ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. యువత ఆదివారం అర్ధ రాత్రి 12 గంటలకు భారీగా బాణసంచా పేల్చి, కేక్‌లను కట్ చేసి సంబరాలు చేసింది. సోమవారం ఉదయం నుంచే ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. మొరం పంచాయతీ అంజనాద్రి పురంలోని ఆంజనేయస్వామి ఆలయంవద్ద భారీ ఆంజనేయస్వామి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. భక్తులకు అన్నదానం, ప్రసాదాలను అందజేశారు. ఇక మండలంలోని వైఎస్సార్ జలాశయం, మోర్ధన వాటర్ పాల్స్, గంగనశిరస్సు పర్యాటక ప్రాంతాలకు జనం ఎక్కువగా వెళ్లారు. గంగవరం మండలంలో కీలపట్ల కోనేటిరాయుని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే మేలుమాయి క్రాస్ వద్ద శ్రీమలాలమ్మ ఆలయంలో అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బైరెడ్డిపల్లె మండలంలోని కైగల్ జలపాతం వద్ద పర్యాటకులతోపాటు యువత సందడి చేసింది. పెద్దపంజాణి మండలంలోని కోగిలేరు జలకంఠేశ్వరాలయం, వీరప్పల్లె యోగనందీశ్వరాలయం, బొమ్మరాజుపల్లె కాళభైరవేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే వి.కోట మండలం కృష్ణమ్మ కొండపై వేణుగోపాలస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఇది మూడు రాష్ట్రాల కూడలిలో ఉన్న పురాతన ఆలయం కావడంతో తండోతండాలుగా భక్తులు వచ్చారు.

పుంగనూరు నియోజకవర్గం

పుంగనూరు: పట్టణంలోని సీఎంసీ బంగ్లా మైదానంలో సోమవారం క్రైస్తవులు నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఆరాధన, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పేదలకు అన్నదానం చేశారు. చర్చి పాస్టర్ రాఖేష్‌నిమ్రోద్, రవికుమార్, సురేష్ క్రిష్టఫర్, హేమంత్, దేవప్రకాష్, విక్టర్ వరకుమార్, కస్తూరమ్మ, మధుబాల, ఆశీర్వదమ్మ పాల్గొన్నారు.

పోటెత్తిన భక్తులు

సదుం: మండలంలోని అయ్యప్పస్వామి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఎన్‌సీసీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది క్యూలను క్రమబద్ధీకరించారు. భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడిపింది. అలాగే కొత్తపల్లె శ్రీవారి పాదక్షేత్రం, సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: మండలంలోని పుణ్యక్షేత్రమైన బోయకొండ, అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి ఆలయం, షిర్డీ సాయిబాబా, చౌడేశ్వరిదేవి, రాజనాలబండలోని ఆంజనేయస్వామి, వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి.కరణంవారిపల్లె వద్ద గల అభయాంజనేయ స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అర్చకులు ఆలయాలను, దేవతామూర్తులు, స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రసాదించాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బోయకొండలో చైర్మన్ నాగరాజారెడ్డి, ఈఓ చంద్రమౌళి పర్యవేక్షణలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కుప్పం నియోజకవర్గం

కుప్పం: కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని ప్రధానంగా లక్ష్మీపురంలోని వరదరాజుల దేవాలయం, శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవాలయం, గుత్తార్లపల్లె తిమ్మరాయ స్వామి దేవాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.



గంగవరం: భక్తులతో కిటకిటలాడిన కీలపట్ల శ్రీకోనేటిరాయస్వామి ఆలయం, బైరెడ్డిపల్లె: కైగల్ పర్యాటక ప్రాంతం వద్ద యువత సందడి, పెద్దపంజాణి: స్వామివారి దర్శనానికి వేచిఉన్న భక్తులు

ఎస్టీయూ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎస్టీఓ

వి.కోట: ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను సోమవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీపీ యువరాజు, వి.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ పిఎస్ లక్ష్మి చేతుల మీదుగా ఆ అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. ఏంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్, మైనారిటీ సెల్ కన్వీనర్ ఇలియాజ్, మండల అధ్యక్షుడు జయప్ప, అనిల్‌కుమార్, తారక్‌నాథ్, రాధాకృష్ణ, రఘుపతి, కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: మండల ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను స్థానిక ఎస్టీఓ మునిక్రిష్ణయ్య సోమవారం ఆవిష్కరించారు. డైరీలోని ప్రభుత్వ జీఓలు, ఇతర సమాచారం ఉపాధ్యాయులకు చక్కగా ఉపయోగపడుతుందని ఎస్టీయూ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు భాస్కర్, రజాక్, రవి, కుబేర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రవచనం

తిరుపతి కల్చరల్: నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం అన్నమాచార్య కళామందిరంలో నిర్వహించిన గరికపాటి రమేష్‌బాబు ప్రవచనం భక్తులకు ఆకట్టుకుంది. ఆయన వెంకటేశ్వర స్వామి వైభవాన్ని వివరించారు. ఆయనను రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి బృందం శాలువతో ఘనంగా సత్కరించారు.

ఓంశక్తి భక్తుల అన్నదానం



అన్నదానం చేస్తున్న ఓంశక్తి భక్తులు

బంగారుపాళెం: మండలంలోని మొగిలి వెంకటగిరి గ్రామంలో సోమవారం ఓం శక్తి భక్తులు అన్నదానం చేశారు. ఉదయం స్థానిక గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామానికి చెందిన ఓం శక్తి భక్తులు మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేశారు.

నిర్వాణ నారాయణుడి దర్శనం



పలమనేరు: పట్టణ సమీపంలో విష్ణుపురిలోని నిర్వాణ నారాయణుని ఆలయాన్ని రాధా మనోహర్ స్వామీజీ సోమవారం దర్శించుకున్నారు. భారత దేశంలో ఇలాంటి నిర్వాణ నారాయణుని విగ్రహం ఎక్కడా లేదని, నేపాల్‌లోని ముక్తినాథ్‌లో మాత్రమే ఉందని భక్తులు ఆయనకు తెలిపారు. ఆయన భక్తులతో గోవింద నామస్మరణ చేయించారు. హిందూ ధర్మం గురించి ప్రసంగించారు. పట్టణానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న పులినాడు సభ్యులు

పుంగనూరు: పట్టణంలోని ఇందిరా సర్కిల్‌లో సోమవారం అమ్మ అన్నదాన కార్యక్రమాన్ని పులినాడు సభ్యులు నిర్వహించారు. సభ్యులు మాట్లాడుతూ, 8 వారాల క్రితం ప్రారంభించిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తమంతట తాము పేదలకు అన్నదానం చేస్తుండడంతో మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. పలువురు దీనికి చేయూతనందిస్తున్నారని, దీనిని నిరంతరం కొనసాగిస్తామన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



కుప్పం రూరల్: పూజల్లో జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్

- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్

కుప్పం రూరల్: కుప్పం మండలంలోని బేటరాయస్వామి, చీలేపల్లెలోని తిమ్మరాయస్వామి, లక్ష్మీపురం వరదరాజస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 7 గంటలకు జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్ లక్ష్మీపురంలోని వరదరాజస్వామిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. వారు మాట్లాడుతూ, కుప్పం నియోజకవర్గ ప్రజలందరూ ఈ నూతన ఆంగ్ల సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని మొక్కినట్లు చెప్పారు.

పర్యాటక కేంద్రంగా మల్లప్పకొండ

గుడుపల్లె: పర్యాటక కేంద్రంగా మల్లప్పకొండ ఆలయాన్ని తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నామని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ తెలిపారు. సోమవారం మల్లప్పకొండపై స్వర్ణగిరి మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి భక్తులతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. మల్లప్పకొండపై ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. అలాగే, గుడివంక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయం, గంగాధరేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు క్రిష్ణమూర్తి, సర్పంచ్ అమరనాథ్, ఎంపీటీసీ వెంకటమ్మ, నాయకులు సంపంగి పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడి మృతి



చంద్రగిరి: రాయలపురం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు కత్తి నాగయ్య (107) సోమవారం మృతి చెందారు. ఆయన ఆదివారం వరకు చలాకీగా తిరుగుతూ పొలం పనులు కూడా చేశాడని గ్రామస్తులు తెలిపారు. కుటుంబ సభ్యులపైన ఆధార పడకుండా తన పనులు తాను చేసుకునే వాడని చెప్పారు. చిన్నతనం నుంచి ఆయన తీసుకున్న ఆహారం, అలవాట్ల వల్లే ఆయన వందేళ్లకు పైగా జీవించినట్లు వివరించారు.

మంత్రి, ఎంపీని కలిసిన నేతలు



సదుం: మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న పీలేరు ఎమ్మెల్యే చింతల



పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడను కలిసిన వివిధ ప్రాంతాల పార్టీ నాయకులు

సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లెలో ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ చీఫ్ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, షమీం అస్లాం, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు జింకా చలపతి, జానపద కళల అకాడమీ చైర్మన్ కొండవీటి నాగభూషణం, నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్, డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దంటి శంకర్ నారాయణ, వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు ఉన్నారు.

ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్, డీసీసీబీ చైర్‌పర్సన్‌ను కలిసిన నేతలు, అధికారులు

పలమనేరు/వి.కోట/పెద్దపంజాణి: నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పలుశాఖల అధికారులు తోటకనుమలోని ఎమ్మెల్యే వెంకటేగౌడను, వీ.కోటలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, బైరెడ్డిపల్లెలో డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మను కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ యువరాజ్, ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ తమీమ్, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి, నాయకులు మండీసుధా, పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మకీర్తి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ.బాబు, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, పెద్దపంజాణి సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్, జిల్లా కార్యదర్శి ఇక, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి మండీసుధా దంపతులను కలిసి కేక్‌కట్ చేశారు. స్థానిక ఏఎంసీ సెక్రటరీ, సిబ్బంది కలసి ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డిని కలిశారు.



బైరెడ్డిపల్లె: డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మను కలిసి పుష్పగుచ్ఛం ఇస్తున్న విద్యాశాఖ అధికారులు

నియోజకవర్గంలో పార్టీ రథసారథులు వీరే!

- మండల పార్టీ అధ్యక్షులు, కమిటీలను ప్రకటించిన పార్టీ అధిష్టానం

పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీకి సంబంధించిన పార్టీ అధ్యక్షులు, మండల కమిటీలను నియమించినట్టు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి ఆదేశాలందాయి. ఆమేరకు మండలాల వారిగా కమిటీలు ఇలా...

పలమనేరు మున్సిపాలిటీ



జాఫర్

పట్టణ అధ్యక్షుడిగా జాఫర్, ఉపాధ్యక్షులుగా సుందరేష్, వినాయక, ప్రధాన కార్యదర్శులుగా రమేష్‌రెడ్డి, అఫ్జల్, షేక్ బాబ్‌జాన్, కోశాధికారిగా శ్యామ్, కార్యదర్శులుగా శశిధర్‌నాయుడు, హేమంత్, పురుషోత్తం, మునీర్, దాదాబాయ్, విజయ్, కార్యనిర్వాహక సభ్యులుగా సుభాష్, రాజేష్, అబ్దుల్లా, మహేష్, రామక్రిష్ణ, హసీం, గోవింద్, లక్ష్మణ్‌రెడ్డి, సెల్వ, జాఫర్, రఫి, ఖాదర్, సురేంద్రరెడ్డి, పాండురంగ, బద్రి, ముస్కాన్, ప్రసాద్‌రెడ్డి, మధు ఉన్నారు.

పలమనేరు మండలం



బాలాజీ నాయుడు

అధ్యక్షుడిగా బాలాజీనాయుడు, ఉపాధ్యక్షులుగా అమరనాథరెడ్డి, గణేష్, ప్రధాన కార్యదర్శులుగా నాగభూషణం రెడ్డి, రామ్మూర్తినాయుడు, రమేష్‌బాబు, కోశాధికారిగా మల్లీశ్వర్‌రెడ్డి, కార్యదర్శులుగా విజయకుమార్, రఘుపతి, అనిల్‌కుమార్ రెడ్డి, హరిక్రిష్ణ, శంకర్‌రెడ్డి, మునిరత్నం, కార్యనిర్వాహక సభ్యులుగా హరికృష్ణ, సుబ్రమణ్యం, జగదీశ్వర్‌నాయుడు, నందీశ్వర, రామక్రిష్ణ, వేలు, కొండారెడ్డి, సంతోష్, కదిరప్ప, ఉదూద్‌బాషా, సుందర్ రాజన్, గోపి, హరిక్రిష్ణ, పెరుమాల్, రెడ్డెప్ప రెడ్డి ఉన్నారు.

గంగవరం మండలం



మోహన్‌రెడ్డి

అధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శీనప్ప, పెద్ద రెడ్డెప్ప, ప్రధాన కార్యదర్శులుగా వెంకటరమణారెడ్డి, వెంకటేశు, ఆనంద, కోశాధికారిగా చంద్రప్ప, కార్యదర్శులుగా గుణశేఖర్‌రెడ్డి, యువరాజు, గోపి, చంద్రశేఖర్, దాదుల్లా, శంకరప్ప సభ్యులుగా రెడ్డెప్ప రెడ్డి, విశ్వనాథ నాయుడు, ఆనంద్ స్వామి, మల్లికార్జున, ప్రసాద్‌రెడ్డి, బాలక్రిష్ణ, సుమంత్, బాబురెడ్డి, వేణుకుమార్, క్రిష్ణప్ప, అనిల్, సుబ్రమణ్యం, రెడ్డెప్ప, శ్రీనివాసులు నాయుడు, మునిరెడ్డి ఉన్నారు.


పెద్దపంజాణి మండలం



బాగారెడ్డి

అధ్యక్షుడిగా బాగారెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా క్రిష్టారెడ్డి, అమరనాథ్‌రెడ్డి, రమణాచారి, కోశాధికారిగా ధనుంజయ, కార్యదర్శులుగా భాస్కర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, శ్రీరాములు రెడ్డి, రెడ్డిబాషా, మోహన్‌బాబు రెడ్డి, వెంకటరమణ, సభ్యులుగా ఇబ్రహీం, న్యామత్, నాగమోహన్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఈశ్వరయ్య, జయన్న, అహ్మద్‌బాషా, తాహిద్, రెడ్డెప్ప, సుబ్రమణ్యం, గురుమూర్తి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

బైరెడ్డిపల్లె మండలం



కేశవులు

అధ్యక్షుడిగా కేశవులు, ఉపాధ్యక్షులుగా రఘురామ్‌రెడ్డి, జయకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా అశోక్‌రెడ్డి, రాజశేఖర్, చక్రవర్తి, కోశాధికారిగా పీరాసాహెబ్, కార్యదర్శులుగా గణేష్, మునేగౌడ, శివన్న, రోశేశ్వర్‌గౌడ, సుబ్రమణ్యం, చిదంబరం, సభ్యులుగా గౌష్‌బాషా, ప్రభాకర్‌రెడ్డి, సుబ్రమణ్యం, మురళి, బాలక్రిష్ణ, నాగరాజు, కుమార్, సర్దార్, రవిగౌడ, భాస్కర్, ప్రభాకర్‌రెడ్డి, వేణు, శివ, రవిచంద్ర ఉన్నారు.

వీకోట మండలం



బాలగురునాథ్

అధ్యక్షుడిగా బాలగురునాథ్, ఉపాధ్యక్షులుగా క్రిష్ణమూర్తి, దవనం భక్త, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, రామచంద్రప్ప, మురళి, కోశాధికారిగా రఘుపతినాయుడు, కార్యదర్శులుగా సోమశేఖర్, ఖలీల్, సరస్వతి, నారాయణస్వామి, షమీమ్, లతీఫ్, సభ్యులుగా ఎస్టీ ఆచారి, వెంకట్రామిరెడ్డి, అంబరీష్, మణి, గౌరమ్మ, మంజునాథ్, నాగరాజు, సేటు, ఆనందప్ప, అమీర్, సంతోష్, అమర, అమరనాథ్, క్రిష్ణమూర్తి, నాగరాజు ఉన్నారు.

కుప్పం: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వైఎస్సార్ సీపీ నూతన కమిటీలను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది

కుప్పం మున్సిపాలిటీ: కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షుడిగా డాక్టర్ సుధీర్, ఉపాధ్యక్షులుగా మోహన్ రామ్, రంగయ్య, రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా లక్ష్మణ్, మురుగేషన్, చిన్నతంబి, వెంకటేష్, కార్యదర్శులుగా ప్రభాకర్, నళినీకుమార్, అవినాష్, శివ, గోపి, శ్రీనివాసులు అరుణ్, మునీంద్ర, శరవణ, ప్రకాష్, కృష్ణకుమార్, మల్లికార్జున తో పాటు 20 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించింది.

కుప్పం రూరల్ కమిటీ: అధ్యక్షుడిగా హెచ్‌ఎం మురుగేష్ , ఉపాధ్యక్షులుగా చంద్రయ్య, జీవీ రమేష్, ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి, ఎలంగన్, రామలింగం, కోశాధికారిగా సురేష్, కార్యదర్శులుగా చిన్నయ్య, తీర్థగిరి, వెంకట్రామయ్య, శంకర్‌తో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

రామకుప్పం మండలం: అధ్యక్షుడిగా వెంకటరమణ రెడ్డి , ఉపాధ్యక్షులుగా నాగరాజ్ నాయక్, రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా మోహన్ నాయక్, శ్రీనివాసులు, రఘుపతి నాయుడు, కోశాధికారిగా బీఎస్ శంకరప్ప, కార్యదర్శులుగా గోవిందప్ప, బలరాం నాయక్, , సుబ్రమణ్యం, చంద్ర శేఖర్, శంకర్ రెడ్డిలతో పాటు 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు.

శాంతిపురం మండలం: అధ్యక్షుడిగా బుల్లెట్ దండపాణి, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా చలపతి, కుమార్, వెంకటరమణ, కోశాధికారిగా బాలసుబ్రమణ్యం, కార్యదర్శులుగా నాగేష్, వెంకటాచలం, రమేష్, శ్రీనివాసులతో పాటు11 మంది సభ్యులుగా నియమించారు.

గుడుపల్లె మండలం: అధ్యక్షుడిగా రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా హరినాథ్ రెడ్డి , రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శులుగా మంజుమురళి, శంకర్ నారాయణ, కోశాధికారిగా నాసిర్, కార్యదర్శులుగా గంగప్ప, వెంకటేష్, మోహన్‌బాబు, మురళి, అప్పయ్యతో పాటు 14 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.